# కొడుకు పుట్టాడు

## డా. కూటికుప్పల సూర్యారావు

ఆదివారం సాయంకాలము దొండపండు రంగు చీర, నిమ్మపండు రంగు జాకెట్టు ధరించి అందంగా అలంకరించుకొని షికారుకు బయలు దేరిన సంధ్యకు చంకను ఓ చిట్టి పాపతో త్రోవలో ఎదురైంది సరోజ.

"హల్లో సరోజా!" నువ్విక్కడున్నావేంటి?

" హల్లో సంధ్యా!" నువ్వు ఇక్కడ కొచ్చావేంటి? అని ఒకర్నొకరు ఆశ్చర్యంగా ప్రశ్నించుకొన్నారు.

సంధ్య, సరోజా బి. యస్సి వరకు ఒకే కాలేజీలో చదువుకున్నస్నేహితులు. సరోజ తండ్రికి ఆ వూరునుండి బదిలీ కావడంతో వారిరువురు కొన్ని సంవత్సరాలుగా కలుసుకోలేక పోయారు. యింతకాలం తరువాత కలసిన సంధ్యను సరోజ ఆప్యాయంగా 'రా సంధ్యా' మా యింటికి వెళ్దాం అని తీసుకుపోయింది. ఇంటికి వెళ్లాక 'ఏంటే సంధ్యా? ఏం చేస్తున్నావ్? ఎలా ఉన్నావ్? ఏంటిలా మా వూరొచ్చావ్?' అంటూ పాత స్నేహంతో ఒక్కసారి ప్రశ్నలజల్లు కురిపించింది సరోజ.

'యేం మీ వూరు రాకూడదా? నన్ను పూర్తిగా మరచిపోయినావుగదూ- కనీసం నీ పెళ్లిక్కూడా పిలవలేదు, అని నిష్ఠూరంగా మాట్లాడుతూ. సరోజ వడిలో నున్న పాపను ముద్దు పెట్టుకుంది సంధ్య.

'నా బ్రతుక్కి పెళ్ళొకటా...? నిరాశ నిండింది సరోజ గొంతులో. 'యేంటే అలా అంటున్నావ్, నాతో హాస్యం ఆడటంలేదుగా?'

'నిజమేనే. నా కింకా పెళ్లి కాలేదు'' అంది సరోజ.

"మరి ఈ పాప నీ పాప కాదా? కళ్లల్లోకి చూస్తూ అడిగింది సంధ్య.'కాఫీ తీసుకో సంధ్యా' తరువాత చెబుతాను అంది సరోజ.

కాఫీలు పూర్తయ్యాక తల్లి పిలవడంతో 'అమ్మకు నిన్ను పరిచయం చేస్తాను రా సంధ్యా' అంటూ లోపలికి తీసుకు వెళ్లింది సరోజ. లోపలికి వెళ్లిన సంధ్యకు యింటినిండా పిల్లలు సందడి చూస్తూ కన్పించడంతో 'ఏమే సరోజా కాలక్షేపానికేదైనా ట్యూషను చెబుతున్నావా? అంటూ తన అనుమానాన్ని వెలిబుచ్చింది సంధ్య.

అంతలో ప్రక్కనేవున్న రేడియోలో 'జిల్లా కుటుంబ నియంత్రణ శాఖాధికారి డాక్టర్ ధృతరాష్ట్రగారి ప్రసంగం వింటారు' అని వినబడేసరికి ఏదో చెప్పబోతున్న సరోజను' ఆగవే సరూ! అంటూ ఆ ప్రసంగాన్ని ఆసక్తితో వినసాగింది సంధ్య.

'మహాజనులారా! మన దేశ జనాభా రోజు రోజుకి ఎలా పెరిగిపోతుందో మనకందరికీ తెలిసిన విషయమే. ఇలా పెరుగుతూవుంటే మరో పది సంవత్సరాల్లో జనాభా రెట్టింపై దేశం దారిద్ర్య దేవత కబంధ హస్తాలలో నలిగి, చితికి, అణిగి, కృశిగిపోక తప్పదు. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బ తినకపోదు. దేశ సౌభాగ్యం క్షీణించి మహోదయం మసై పోతుందని మరచిపోకూడదు. జనాభా పెరుగుదల దేశ పురోభివృద్ధికి గొడ్డలిపెట్టు. కుటుంబ నియంత్రణ దేశ ప్రగతికి మంచి మెట్టని గట్టిగా చెప్పే మన ప్రభుత్వం వారి మాటలు చెవినిపెట్టి మీరంతా నడుంకట్టి, ఈ కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టి జయప్రదం చేసి దేశాభ్యుదయానికి తోడ్పడు తారని ఆశిస్తూ విరమిస్తున్నాను. అదే మాటలు విన్న సంధ్య 'ఎంత బాగా చెప్పారు ఆయన మాటలీనాడు దేశ ప్రజలంతా పాటిస్తే నిజంగా ఆ ఆదర్శ పురుషుని ఆశయం ఫలించినట్లే కదా...'

"ఆపవే. ఆయన్నెందుకలా పొగిడేస్తున్నావ్' ఆ ఆదర్శ పురుషు డెవరో కాదు. మా నాన్నగారే. ట్యూషను చెబుతున్నావా అని అడిగావుగా ట్యూషను కాదే, యిదంతా ఆయన సంతతే. మరి ఈ పాప ఎవరన్నావుగా? మా చెల్లాయేనే అని సరోజ చెప్పడంతో -


'ఆ యింకా యింత చిన్న చెల్లెలుందా నీకు' విస్తుపోతూ అడిగింది సంధ్య.

"ఊ ఈ చెల్లెలేం ఖర్మ! క్రిష్ణ క్రిష్ణ నే చెప్పకూడదుగానీ మళ్లీ మా అమ్మకు యిప్పుడు ఐదో నెల' అంది సరోజ చెవులు మూసుకుంటూ.

"ఐతే యింతకూ మీ నాన్న కెంతమంది పిల్లలు?'' ఆసక్తితో అడిగింది సంధ్య.

"నువ్వూ అదే అడిగావూ! చెబుతాను యిలా చాటుకురావే... ఎవరైనా వింటారు- అని అటు ఇటు చూస్తూ మా నాన్నకి ప్రస్తుతానికి డజను మందే '' అని ఏడుపు ముఖం పెట్టింది సరోజ.

"అమ్మ బాబోయ్! యింతమంది పిల్లలే! ఎంతో బాగా అభ్యుదయం సాధించా రనుకుంటున్న ఈ రోజుల్లో రేయింబవళ్లు రేడియోలలో, సినిమాల్లో, పత్రికల్లో కుటుంబ నియంత్రణ, కుటుంబ నియంత్రణంటూ- భేరీలా మారుమ్రోగుతున్న ఈ రోజుల్లో



Niketanam, Acc. No. Vetapalem.

ప్రభుత్వం బొట్టు పెట్టి ప్రతివారిని కుటుంబ నియంత్రణ పాటించమని గట్టిగా చెబుతున్న ఈ రోజుల్లో కూడా మీ నాన్న ఓ డజను మంది పిల్లలకు తండ్రయ్యాడంటే నిజంగా చెప్పుకోదగ్గ విషయమే! కుటుంబ నియంత్రణ శాఖలో యింత పెద్ద పదవిలో వుండి కూడా చేతల్లో కాకుండా, చెప్పడానికే అంకితమయ్యారంటే నాకు చాలా బాధగా వుంది సరూ! అని మనసులో వున్నది వున్నట్లు చెప్పేసింది నిర్మొగమాటంగా."

"ఏమిటే పెద్ద ఆరిందలా మాట్లాడేస్తున్నావ్. ఏదో ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫీసులో పని చేస్తున్నట్లు!"

"చేస్తున్నట్లేమిటే- అక్షరాలా చేస్తున్నాను. అందుకేగా ఈ వూరు బదిలీ అయి వచ్చింది. అసలు నే ఉద్యోగం చేస్తున్నానన్నదే ప్రశ్నకాదు. యిది యీనాటి ప్రతీ యువతీ యువకుల కర్తవ్యం. ఈరోజు ఈ జనాభా పెరుగుదల్ని మనమంతా చేయి కలిపి, కృషి సలిపి అరికట్టకపోతే మన కళ్ల ముందరే మనిషిని మనిషే కొరుక్కుతినే తరుణం తరుముకొస్తుందనటంలో ఎట్టి సందేహం లేదు" అంటూ ఉద్రేకంగా పలికింది సంధ్య.

"ఆమె మాటలకు మనసులోనే మెచ్చుకుంటూ, తా నిటువంటి తండ్రికి పుట్టినందులకు నొచ్చుకుంటూ- నిజమే కానీ మాటల్లో పడి అసలు మా అమ్మనే పరిచయం చేయడం మర్చిపోయాను. 'రా వెళ్దాం' అంటూ తల్లిని సంధ్యకు పరిచయం చేసింది సరోజ.

ఒడిలో ఒకరు, చేతిలో ఒకరు, కడుపులో ఒకరుండి కళ్ళల్లో ప్రాణం కదలాడుతుందా అన్నట్లు బక్కచిక్కి డజను మంది పిల్లలకు తల్లియైన ఆమెను చూసి ఆ స్థితికి జాలి పడుతూ ఆ తరుణంలో ఆమె నేమనాలో తోచక అలా ప్రక్కగా నిల్చొని'చచ్చినాసరే అసలు పిల్లల్ని కనకూడదు. ఒకవేళ కనినా ఆమెలా అంత అధ్వాన్నస్థితికి దిగజారి పోకూడదు–' అని మనసులో దృఢంగా నిశ్చయించుకుంది సంధ్య.

సరోజ కోరికపై సంధ్య ఆ రోజెలాగో వాళ్ళింట్లోనే గడిపి మరుచటిరోజున తన పనిపైతాను వెళ్ళిపోయింది.

కాలచక్ర భ్రమణములో రోజులు దొర్లి పోతున్నాయి. ఒకరోజు డాక్టర్ ధృతరాష్ట్ర భార్య కనకం నొప్పులని ఒకటే బాధ పడుతూ యేడ్వసాగింది. తల్లి బాధ చూసి పిల్లలంతా కలవరపడుతున్న సమయానికి ఆఫీసు నుండి వచ్చిన డాక్టరుగారు 'కనకం! ఏమైందే, పురిటి నొప్పులా నెలలింకా నిండలేదను కుంటాను. ఆ ఏమైనా హాస్పిటల్లో జాయిను చేస్తానంటూ గాబరాగా తన భార్యను హాస్పిటల్కు తీసుకు వెళ్ళి స్పెషల్ వార్డులో జాయిను చేశారు. ఆమెను పెద్ద డాక్టర్లంతా పరీక్షచేసి "డాక్టర్ ధృతరాష్ట్ర! మీ భార్యకి కాన్పు రావడం కష్టమౌతుంది. బ్లడ్ ఇంప్రూవ్

## కొడుకు పుట్టాడు

చేయాలి. అందుచేత కొన్నాళ్ళు హాస్పిటల్లో వుండాలండీ. ఈమె నీర్సంగా వుందే. ఎక్కువ కాన్పులు మూలంగా నేంటో! అయినా మీరు ఫ్యామిలీ ప్లానింగు ఆఫీసరు కనుక ఈపాటికి ఫ్యామిలీ ప్లానింగు పాటించే ఉంటారు. అలవాటులో అడిగేశాను. మీ కెంతమంది పిల్లలో తెల్సుకోవచ్చా?' అని చిరునవ్వులు చిందిస్తూ అమాయకంగా అడుగుతున్న సర్జన్ శాస్త్రిగారికి యేమి సమాధానం చెప్పాలో తెలియని అ అయోమయ స్థితిలో తెల్లమొగం వేసి బెల్లంకొట్టిన రాయిలా వూరుకున్నాడు డా. ధృతరాష్ట్ర. యింతలో శాస్త్రిగారికేదో 'ఫోన్ కాల్' రావడంతో వెళ్ళిపోయారు శాస్త్రి.

తల్లిని చూడడానికి హాస్పిటలుకు వచ్చిన మూడోపిల్ల వల్లి అక్కడ వాంతులు చేసుకోసాగింది.

"వల్లీ! వల్లీ! ఈ మందుల వాసన నీకు కిట్టదుకదే. యిక్కడెందుకు? వాంతు లొతున్నాయి యింటికి పోవే– అంటూ యింటికి పంపించేశారు వల్లిని. యింటికి వెళ్ళాక కూడా అంతు లేకుండా వాంతులు చేసుకొంటున్న తన కూతుర్ని అను మానంగా చూస్తూ, 'వల్లీ ఎప్పటినుండే ఈ వాంతులూ?'అడిగారు డాక్టర్ ధృతరాష్ట్ర.

"మూడు నాల్గు రోజుల్నుండిలాగె అవుతున్నాయి నాన్నా!' అని బదులిచ్చిన కూతుర్ని తీక్షణ దృక్కులతో కోపంగా చూస్తూ,


"ఏమే ఏదైనా తప్పు పని చేశావా? చెప్పవే అంటూ గద్దించాడు తండ్రి.

ఎఱ్ఱబారిన అతని ముఖం చూసి యేడ్వసాగింది వల్లి. కూతురు ముఖం చూస్తూనే నెల తప్పిందని గ్రహించిన డాక్టరు హే! భగవాన్! ఎందుకు నాకీ పరీక్ష! అని ఏడుస్తూ కూతురు వైపు తిరిగి, 'వల్లీ నా కడుపున చెడబుట్టావు గదే. పెళ్ళి కాకముందే నా కూతురు తల్లి కాబోతుందన్న అప్రతిష్ఠ నాకు రాక ముందే నిన్ను చంపేస్తాను' అని గాండ్రిస్తూ కూతుర్ని సమీపిస్తున్న తండ్రితో,

'నాన్నా! అక్కడే ఆగు. నన్ను చంపడానికి వస్తున్న ఆ చేతులు నాకో రెండు అక్షతలు వేయడానికి కెందుకు రాలేదు నాన్నా... నా నోటితో నే ననకూడదుగానీ, తల నెరిసిన మీరే యింకా మాకు చెల్లెల్ని ప్రసాదిస్తూ కూచొని పాతికేళ్ళు పైబడినా మాకు పెళ్ళి చేయకపోతే పరిస్థితు లెలా విష మిస్తాయో ఒక్కసారైనా ఆలోచించారా?తగిన వయస్సులో పెళ్ళి చేసుంటే ఈ దౌర్భాగ్యపు స్థితి నాకు, ఈ దుర్గతి మీకు పట్టుండేదా? పిల్లల బాగోగులేమీ పట్టించుకోకుండా, పిల్లల్ని కనడంతోనే కాలం వెళ్ళబుచ్చుకొన్న తమకు వచ్చేది అమంగళం కాకపోతే మంగళమను కున్నారా? నాన్నా?" అని ఎన్నాళ్ళనుండో గుండెల్లో మండుతున్న అగ్ని పర్వతం ఈనాటికి బ్రద్దలైందా అన్నట్లు ఆవేశంతో తన తండ్రితో మాట్లాడుతున్నానన్నమాటే మరచిపోయి ఉబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక వెక్కి వెక్కి ఏడ్వసాగింది వల్లి.

'కూతురి మాటలు విన్న ధృతరాష్ట్రకు అరికాళ్ళ మంటలు నెత్తికెక్కగా కోపంతో యింటి కప్పు ఎగిరేలా అరుస్తూ

'అప్రాచ్యురాలా! చేసిన తప్పు చాలక నన్నే ఎదిరిస్తున్నావా? నీ పాపిష్టి ముఖం



నా కళ్ళతో చూడకూడదు నీ పీక నులిమేస్తాను' అని లేడి మీద పడ్డ పులిలా వుద్వేగంతో కూతురి కంఠాన్ని ఎట్టకే ' నాన్నా! నాన్నా!' అని ఉక్కిరిబిక్కిరై గిజగిజ లాడిపోతూ ఏడుస్తున్నా పట్టించుకోకుండా మూర్ఖంగా, పీక నులిమి నిర్దాక్షిణ్యంగా కూతుర్ని వెనక్కు నెట్టేసి వెళ్ళిపోతున్న ధృతరాష్ట్రకు, పోస్టుమాన్ ఒక కవరందించాడు కవరు చించి యిలా చదవడం ప్రారంభించారు

'నాన్నా! నమస్కారములు నే చేసిన పని మీకు తప్పులా కనిపించిన మీకు తెలియజేయడం నా కనీస ధర్మం కనుక తెలియచేస్తున్నాను రెండు మూడు సంబంధాలు వచ్చినా, కట్నం యిచ్చుకోలేక నా పెళ్ళి మీరు జరిపించలేక పోయారు యిక ఈ జన్మకు పెళ్ళింతేనని ఆలొచించి, వేరె గత్యంతరం లేక మా ఆఫీసులోనే ప్యూనుగా పనిచేస్తున్న ప్రసాద్‌ను రిజిస్టరు మ్యారేజీ చేసుకున్నాను ఒక 'ఆడదానిగా నా తోడు నేనే వెదుక్కున్నాను ఎల్లలదికమై కట్నం ఇచ్చుకోలేని మీకు చిల్లి గవ్వైనా ఖర్చు లేకుండా పెళ్ళి చేసుకున్నాను ఈ నా సాహసానికి ఒడిగట్టినందుకు నన్ను మన్నించమని ప్రార్థిస్తూ యున్నాను శలవ్

ఇట్లు,
మీ కూతురు సరోజ

అని వ్రాసిన రెండో కూతురు సరోజ ఉత్తరం చదవగానే ధృతరాష్ట్రకు కళ్ళు చింతనిప్పుల్లా ఎఱుపెక్క, చేతులు వణుకు పుట్టగా, ఆ దుస్సంఘటనలను గుండెల్లో దాచుకొనే ధైర్యం లేక తనచే నెట్టివేయబడ్డ కూతురు స్థితైనా గమనించకుండా, ఈ విషయాన్ని తన భార్యకు చెప్పాలని హుటా హుటిగా హాస్పిటల్‌కు వెళ్ళారు అచట పూర్వమున్న స్థానంలో తన భార్య కనిపించక పోవడంతో 'కనకం, కనకం,' అని ఆవేదనతో పిలుస్తూ ఆందోళనతో వార్డంతా గాలించి అక్కడే వున్న స్టాప్ నర్సు నడిగారు డా ధృతరాష్ట్ర నొప్పులు సీరియస్‌గా వచ్చినా, కాన్పు ఎప్పటికి రాకపోవడంతో థియేటర్‌కు తీసుకు వెళ్ళడం జరిగింది సార్ అని చెబుతున్న స్టాప్ నర్స్ మాటలు పెదవులు దాటక ముందే థియేటరు వైపు పరుగెత్తారు డాక్టరు ధృతరాష్ట్ర

అచట అతని నిరీక్షణ అంతం కాక ముందే, తాను చెప్పాలనుకున్నది ఎవరికీ చెప్పక ముందే ఆపరేషన్ థియేటరు నుండి సర్జను శాస్త్రిగారు రావడంతో 'డాక్టర్! డాక్టర్! నా భార్య ఎక్కడ? ఎలా ఉంది కాన్పు సుఖంగా వచ్చేసిందా?– అని ఆత్రంగా ప్రశ్నిస్తున్న ధృతరాష్ట్రతో

మీకు కొడుకు పుట్టాడండీ' అని చెప్పారు శాస్త్రిగారు తానెంత కాలం నుండో ఆశిస్తున్న కొడుకు కావాలనే వాంఛ నేటికి ఫలించినందులకు అమితానందభరితుడై అంతవరకు జరిగిన విషాద సంఘటనలన్నీ మరచిపోతూ 'డాక్టరు శాస్త్రిగారూ! తల్లీ కొడుకుల్ని ఒకేసారి చూడనిస్తారా?' అని ఉత్సాహంతో అడుగుతున్న డా ధృతరాష్ట్రగారి నవ్వు ముఖం చూసి అసలు విషయం చెప్పడానికి నోరాడక పోయినా చెప్పక తప్పదు కనుక 'బహు విధాల ప్రయత్నించినా మీ భార్యను బ్రతికించ లేక పోయానండీ' అన్నారు శాస్త్రిగారు దీనంగా


ఆ నా భార్య చచ్చిపోయిందా! అంటూ గుండె పగిలిన దుఃఖంతో రోదిస్తున్న ధృతరాష్ట్రకు వార్డు బోయిస్ తన భార్య శవాన్ని అప్పగించారు పిల్లల కాన్పులతో వేగి వేగి చివరకు మృత్యు కుహరంలోకి శాశ్వతంగా ఒరిగిపోయిన భార్య శవంపైబడి –

'కనకం నన్ను విడిచి వెళ్ళిపోయావా? ఈ పాపిష్టి వానితో వేగలేక కన్ను మూశావా? మగపిల్లలైతే మనల్ని ఉద్ధరిస్తారా? ఆడపిల్లలైతే అక్కర చెయ్యక పోతారా ఎవరైతే ఏమండి ఆపరేషన్ చేయించుకోండి, అని నెత్తి, నోరు బాదుకుని చెప్పినా వినలేదు కదే– అని బోరున ఏడుస్తున్న ధృతరాష్ట్రతో నెలలు నిండకుండానే పుట్టిన మీ కొడుకు చనిపోయాడండీ' అని చెప్పింది స్టాప్ నర్సు

ఆ విషాద వార్త విన్న ధృతరాష్ట్రకు, కునుకుడు నక్కపై తాటిపండు పడినట్టు, చితికిన గుండెపై సుత్తితో మోదినట్టు, హృదయ కంపనం చెంది మతి చలించినవాడై

'ఎక్కడ, నా కొడుకెక్కడ'? అని

## నీలం కలవరింతలు



నీలం ఈ మధ్య తీయటి కలలు కంటోంది కలలు కనటం వరకు బాగానే వుంది కలవరింతలు కూడానట షూటింగ్ విరామ సమయంలో నిద్ర తీస్తూ బాబీ డియోల్ గురించి కలవరిస్తోంది నీలం యూనిట్‌లోని వాళ్ళు ఈ కలవరింతలు చూసి కంగారు పడి పోతున్నారు ఇంతకీ ఈ బాబీ డియోల్ ఎవరో కాదు ధర్మేంద్ర చిన్న కుమారుడట నీలం కలల వరకే పరిమితం చేయటంలేదు తన అపార్ట్‌మెంటుకు కూడా తీసుకుపోతోందట డియోల్‌ని అక్కడ దాకా వెళ్ళిందంటే యింక ఆలోచించాల్సిన పనేముంది? ప్

బిగ్గరగా అరుస్తూ వస్తున్న నర్సు చేతిలో నిర్జీవియై యున్న కొడుకును లాక్కొని, కనకాన్ని సమీపించి 'కనకం మనకు కొడుకు పుట్టాడే, యిదుగో తీసుకొచ్చానే; చూడవే!.... నే తెచ్చి చాలా సేపయిందే... మన బాబును ముద్దాడవే!...

'యేం ముద్దాడవా? నా మీద కోపమా?....! 'పోనీలే, అందరూ నా కన్యాయం చేశారే. అందరికీ నే పగైపోయానే... నా వజ్రాల కూతురు సరోజ నా ఫ్యానుతో లేచిపోయిందే... నా మూడో కూతురు వల్లి పెళ్ళి కాక ముందే తల్లౌతుందే, వీళ్ళంతా ఎంత పేరు తెచ్చారే నాకు– అని అప్పటికే తల్లి శవం చుట్టూ చేరి ఘొల్లుమని ఏడుస్తూన్న పిల్లల్ని చూసి నిర్జీవంగా నవ్వి 'వెయ్యి రూపాయలు జీతం తెచ్చుకొంటున్న నేను పిల్లల్ని కన్నా నన్నమాటే కాని ఒక్కనాడైనా సరిగా వారి అందం, చందం, ముద్దు, ముచ్చట, సుఖం, శోభ, ఏమీ చూడలేక పోయాను. దరిద్రుడను, కూతుళ్ళు పుడుతుంటే కొడుకు కోసం ఛాన్సులు పెంచుకుంటూ, పండ్రెండు సార్లు పశువులా ప్రవర్తించి, పదమూడో సారి జీవంలేని కొడుకుని కన్నాను. ఏమి

## కొడుకు పుట్టాడు

పొందాను? ఎవర్ని వుద్ధరించాను?'– అని పశ్చాత్తాప పడుతున్న' ధృతరాష్ట్రను శాస్త్రిగారు ఓదారుస్తూ....

"చేతులు కాలేక ఆకులు పట్టుకుంటే లాభమేంటండీ? పదుగురికి ఆదర్శం కావలసిన విద్యాధికులమై, వివేకులమై, వైద్యులమై మనమే ఇలా ప్రవర్తిస్తే, యిక సామాన్యుల మాటిలా వుంటుందండీ? కంచే చేను మేసినట్లు మీరో జిల్లా కుటుంబ నియంత్రణాధికారై యుండి, కొడుకు కోసం కర్తవ్యాన్నే విస్మరించి ఓ డజను పైగా పిల్లల్ని కని మీ బంగారు జీవితాన్ని బంజరు వేసుకొన్నారే?" అంటున్న శాస్త్రిగార్ని చూసి కించత వదనుడై తలవంచుకున్న ధృతరాష్ట్రను పోలీసులు వచ్చి 'డాక్టరు ధృతరాష్ట్ర గారూ! హత్యా నేరంపై మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం' అన్నారు. "హత్యా....! నే... ను.... చే... శానా?

'అవును నాన్నా! నేనెంత చెప్పినా వినకుండా కోపంతో మీరు తప్పటడుగు వేసిన చెల్లాయి పీక నులిమి వెనక్కు నెట్టగా అక్కడే వున్న కత్తి పీటపైబడి ప్రాణాలు కోల్పోయింది, అని చెప్పింది పోలీసులతో యింటి నుండి వచ్చిన తన పెద్ద కూతురు సరోజ.'

'ఆఁ వల్లీ కూడా వెళ్ళిపోయిందా....' నేనే చంపేశానా'? అని అంటూ, హెచ్చరిక చేసి వచ్చినట్లు ఒక దానిపై ఒకటి ముసురు కొచ్చిన ఆ దుస్సంఘటనల పరిణామానికి తట్టుకోలేక కొట్టు మిట్టాడుతూ,

'అధముడను," నాకు తగిన శాస్తి జరిగినది. నాకే కాదు నాలా ప్రవర్తించిన ఎవరైనా యిలా బలైపోవలసిందే. ఈనాడు దేశంలో నాలాగే ఎంతో మంది, అధికార్లు, అనధికార్లు, నాయకులు, నేతలు, సభల్లో నీతి పాఠాలు వల్లిస్తూ మహాసభల్లో దొంగ ప్రమాణాలు చేస్తూ, చేతల్లో శూన్యం చూపుతున్నవాళ్ళు మానవజాతికి మనుగడలేదు. సమాజానికి క్షేమంకాదు. దేశానికి మహోదయం రాదు– అని ఉద్రేకంగా పలుకుతూ, ఆగి- "కాని నాలాంటి దుర్గతి శత్రువుల క్కూడా రాకూడదు". అని దుఃఖిస్తూ అప్పటికా చుట్టూ చేరిన జన సమూహానికి చేతులెత్తి జోడిస్తూ పోలీసుల్ని అనుసరించాడు డాక్టరు ధృతరాష్ట్ర.

'మరణించిన తల్లిని, తరలిపోతున్న తండ్రిని చూస్తూ 'అమ్మా నాన్నా, మీ కథలైతే నేటితో యిలా ముగిశాయి, కానీ మా కథ నేటితోనే ప్రారంభం. మీరు సుఖంగా పోయి మమ్మల్ని ఈ లోకంలో కాకుల్లా, కుక్కల్లా, దిక్కుమాలిన దీనుల్లా బ్రతకమని శపించారు. అంటూ వస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగలేక, గుండె చెఱువై యేడుస్తూ చెల్లెల్ని తీసుకొని సాగిపోయింది పెద్దక్క సరోజ.

'ఇది కథ కాదు, ఒక జీవితం, హృదయ విదారకం. దీని ముగింపు విషాదం, అధిక సంతానాల వల్ల కలిగే అనర్థాలకు యిదొక చక్కని ఉదాహరణం. ఈ కథ జనతకు కనువిప్పు కాగలిగితే, భవితకు సోపానం కాగలదు, అంటూ భారంగా నిట్టూర్చారు సర్జను శాస్త్రిగారు.

(ఇందలి పాత్రలు ఎవర్ని ఉద్దేశించి వ్రాసినవి కావు. కేవలం కల్పితాలే)

## సోవియెట్ యూనియన్‌చే చంద్రమండల పరిశోధనలు

శాశ్వత చంద్రమండల పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశం సోవియెట్ యూనియన్‌కు యిప్పట్లో లేదు. చంద్రమండల ఉపరితలాన్నంతా సమగ్రంగా చిత్రీకరించేందుకై 1990 దశకంలో సోవియెట్ యూనియన్ ఒక ఉపగ్రహాన్ని చంద్రమండల కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది. ఈ ఉపగ్రహం చంద్రమండలానికి సంబంధించిన సవివరమైన చిత్రపటాలను తయారు చేస్తుంది.

"స్వయంచాలిత చంద్రమండల పరిశోధనా కార్యక్రమాన్ని" ఒక దానిని ఏర్పాటు చేయాలని సోవియెట్ యూనియన్ తలపెట్టింది ఈ కార్యక్రమం క్రింద దీర్ఘకాలిక నిరంతరాయ ఖగోళ పరిశీలనలు, వ్యోమ వికిరణ కొలమానాలు జరుగుతాయి భూగోళాన్ని ఆవరించి వున్న వాతావరణపు పైపొరలలో జరిగే పరిణామాలను చంద్రతలం నుండి అధ్యయనం చేస్తారు. భూతలం నుండి జరపడానికి వీలుకాని, లేక దాదాపు అసాధ్యమయ్యే కొన్ని సాంకేతిక ప్రక్రియలను నిర్వహించేందుకై చంద్ర కక్ష్యలో మూడు కర్మాగారాలను, ప్రయోగశాలలను నిర్మించడం మంచిదనే తలంపు కూడా వుంది.